QJR-2-TE

# యేసు పునరుత్థానపు చర్చ. శీర్షిక - 2.

**అనౌన్సర్:** నజరేయుడైన యేసు సిలువ వేయబడి, ఘనముగా సమాధి చేయబడి, మూడవ దినమున మరణమునుండి లేచినాడని క్రైస్తవ సంఘము రెండు వేల సంవత్సరముల నుండి ప్రకటించు చున్నది.

**డా. క్రైగ్ ఏ. ఏవాన్స్, :** దానికి తగిన సాక్ష్యాదారాలు ఉన్నాయి, మూలాధారాలున్నాయి, ఈ విషములు తటతెల్లము గావించబడుతున్నవి. ఈ సాక్ష్యాలు భలమైన పండితునిగా నా అభిప్రాయము.

**అనౌన్సర్:** ఐతే కొందరు మాత్రం యేసు సిలువలో మరణించక కేవలం స్పృహ మాత్రమే కోల్పోయాడు అందుకే సమాదిలోనుండి లేచి రాగిలిగినాడాని అంటున్నారు. మరికొందరు ఆధునిక పండితులు యేసు సిలువపైనుండి చెత్తకుప్పలో పడవేయబడగా వీదికుక్కలు తినివేసినవి అంటున్నారు. యేసు "పునరుత్థాన ప్రత్యేక్షతలసేవి" కేవలం మతభ్రమలని, దుఃఖము వలన కలిగిన ధర్శనాలని, యేసు శారీరకముగా ప్రత్యక్షము కాలేదని అంటున్నారు.

**డా. ఎడ్విన్ యమౌచి, :** పునరుత్థానం నిజంగా జరిగియుండక పోతే మేము ఇక్కడకు వచ్చి దీనిని చర్చించము. క్రైస్తవ ఉద్యమం అభివృద్ధి చెంది ఉండేదికాదు.

**డా. గేరి హెబెర్మాస్:** నాస్తికునిగా పదేళ్ళు జీవించానుజీవితానికి అర్థంలేదని తలుస్తుండే వాడిని. న సందిపై ఆకులు చెదరి పడుతూ నా కథ ముగిసిపోతుందనుకున్నాను. దీనికర్థం ఉన్నదా? ప్రత్యేకముగా పునరుత్థానంపై పరిశోధనలు ప్రారంభించాను. మీకు తలుసా? ఈ పరిశోధన ఎటువైపు వెల్తున్నదా అని కొన్ని

సార్లు ఆలోచిస్తుండేవాడిని. చివరికి నేనీ కారడవిలోంచి, నిరాశలో నుంచి బయటపడ్డాను. నాకైతే, జీవితానికొక అర్థమున్నదని పునరుత్థానం చెప్పింది. యేసు క్రీస్తు మృతులలోంచి లేపబడినందున మనకు నిత్య జీవము లభించింది.

**అనౌన్సర్:** చరిత్రలో లభించిన క్రైస్తవ మరియు ఇతర సాక్ష్యాదారాలు మనకు యేమని తెలుపుతున్నవి?

**డా. విలియం లేస్ క్రైగ్, :** మనం యేసును, యేసులనే ఉండనివ్వాలి. ఆయనను తనను గురించి తానే చెప్పుకోనివాలి. లేకపోతే, మీ సొంత అభిప్రాయాలను ఆయనకు ఆపాదించి, ఆయన్ను మంచి వానిగా చూపే ప్రయత్నం చేస్తారు. ఇలా చేస్తే మీ లాగే కనిపించే యేసు దీన్లోంచి బైటకొస్తాడు.

**అనౌన్సర్:** యేసు క్రీస్తు నిజంగా మృతులలోంచి లేచాడని ఈ సాక్ష్యాదారాలు నిరూపించడం వలన మీ జీవితం ఏవిదంగా మారిపోతుంది?

**డా. డారెల్ బోక్:** యేసు, ఆయన చెప్పిన వ్యక్తియే ఐతే. అందరం ఆయనకు లెక్క అప్పగించవలసి వస్తుంది. ఇది ఎంతో భాదాకరమైన విషయం.

**అనౌన్సర్:** జాస్ ఆంకర్ బర్గ్ షోయొక్క ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొని ప్రసిద్ధ చరిత్రకారులు, వేదాంత పండితులు భూగర్భ శాస్త్రజ్ఞుల చర్చలను తప్పక చూడండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : స్వాగతం! యేసు క్రీస్తు ఘనముగా సమాధి చేయబడిన తరువాత, నిజముగానే పునరుత్థానుడైయ్యాడనడానికి యేవైనా చారిత్రిక ఆధారాలున్నాయా? ఈ ముఖ్యమైన ప్రశ్నకు

జవాబివ్వడానికి, యేసు జీవితాన్ని గురించి విమర్శక పండితులు, క్రైస్తవులు మరియు క్రైస్తవేత్తల పందితులిద్దరూ అంగీకరించిన 12 చారిత్రక సత్యాల్ని పరిశీలించాలి. ఈ సత్యాలను గురించిన ఈ లోకపు ఆధారాలను, ఆదిమ క్రైస్తవ ఆధారాలను నేడు మనం చర్చించబోతున్నాము చర్చ తరువాత, నేటి విమర్శక పండితుల్లో పలువురు దీన్నెందుకంగీకరించారో మీరు అర్థంచేసుకోగలరనుకుంటున్నాను. తర్వాత చివరగా, ఈ చరిత్రాంశాలను గురించిన సత్యాలను నిరూపించిన తర్వాత, యేసు నిజంగా మృతుల్లోంచి లేచాడు అనే అంశంలో ఇవి ఎటు నడిపిస్తాయో చూద్దాం.

ప్రారంభంలో, యేసు పునరుత్థానం గురించి ప్రపంచవ్యాప్తంగా, సుప్రసిద్ధ పండితునిగా గౌరవించబడుతున్న డా. గేరీ హేబర్మాస్, దీనిలోని చారిత్రిక సత్యాల్ని గురించి ఏమంటారో చూద్దాం.

గేరీ, మీరు "చారిత్రిక క్రీస్తు" అనే గొప్ప పుస్తకాన్ని వ్రాశారు. దానిలో మీరొక ప్రత్యేకమైన విధానంలో విమర్శక పండితులు దాదాపు అందరూ అంగీకరించిన పన్నెండు చారిత్రాత్మక సత్యాలను గురించి వివరించారు. ఈ సత్యాలనేలా కనుగున్నారో చెప్పండి.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, మొదటిగా నేనెందుకు దీన్ని పరిశీలించానంటే, విమర్శకులు, విశ్వాసులు, యేవోకొన్ని అంశాలలో ఒకటిగా కలుస్తారుగనుక, వీటిల్లో ఏంచేస్తారో తెలుసుకోవాలనుకున్నాను. యేసు సిలువ మరణం తర్వాత ఇది మొదలయ్యింది. ఆయన జీవితంలో కూడా పలువురు ఇలా ప్రశ్నించి ఉంటారు. అక్కడితో ప్రారంభించి చివరివరకు వెళ్తున్నాను. ఎలాంటి మినహాయింపుల్లేకుండా రెండు నిర్ణయ ప్రమాణాలతో సత్యాల్ని చెప్పదలచాను. మొదటి ప్రమాణం, విమర్శక పండితుల్లో అధికబాగం ఈ సత్యాన్ని అంగీకరిస్తారు- అనగా 90, 90 శాతం పండితులు. రెండవదిగా, అనేక స్థాయిలలో అనేక సాక్ష్యాదారాలను పరిశీలించి, అనేకులు అంగీకరించిన సత్యాలను మాత్రమే నేను ఉపయోగించుకుంటాను. ఇదే సరైన పద్ధతి అనుకుంటున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ రోజు ఇదు సత్యాలను పరిశీలిద్దాం. మొదటి సత్యం- యేసు సిలువపై మరణించాడు. రెండు- సమాధిచేయబడటం. మూడు- ఆయన మరణంతో శిష్యులు కృంగిపోయి నిరాశలో పడ్డారు. నాలుగు- యేసు ఉంచబడిన సమాధి కొద్ది రోజుల తర్వాత కాలీగా ఉంచబడినట్లుగా కనుగొనబడినది. ఇదు- తమకు కలిగిన అనుభవాలను బట్టి పునరుత్థానుడైన యేసు కనిపించాడని శిష్యులు నమ్మారు. ఇవన్నీ నిజమని నిరూపించే చరిత్ర సాక్ష్యాధారాలున్నాయా? వినండి.

మంచిది. మొదటి సత్యాన్ని చూద్దాం. యేసు సిలువపై మరణించాడు. మీరిది లేఖనానుసారమనడమే కాక 17 క్రైస్తవేత్తర ఆధారాలు దీన్ని ఒప్పుకుంటున్నాయని మీరన్నారు.

డా. గేరి హెబెర్మాస్: ఉన్నాయి. పౌలు వ్రాసిన సంగతుల, నాలుగు సువార్తలు, అపోస్తలుల కార్యములు, 17 క్రైస్తవేత్తర ఆధారాలు మనకు లభించాయి, వాటిల్లో 12 ఆయన మరణాన్ని వివరించాయి, కనుక 17 లో 12 మరణాన్ని వివరంగా తెలిపాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : కొన్ని తెలపండి.

డా. గేరి హెబెర్మాస్: సరే, టైకికస్సు దీన్ని గురించి సమాచారానిస్తూ పిలాతును, తిబేరియ్యుడైన కైసరును ప్రస్తావించాడు. తల్మూదులో పస్కాదిన సాయంకాలం యేసును సిలువకు అప్పగించడానికి ముందు ఆయనను రాళ్ళతో కట్టినట్లు వ్రాయబడి యున్నది. మరొక యూధుడైన యొసీఫసు యేసు క్రీస్తు పొంతిపిలాతు అధికారిగాయున్న సమయములో సిలువ వేయబడ్డాడని వ్రాశాడు. మరో రండు ఆధారాలు, ఇవెక్కువ ప్రాచారంలోకి రాలేదు, ఒక గ్రీకు చరిత్రకారుడు తాళియస్ క్రీస్తు శకం 52 లో, మరియు చక్రాధిపథి హడ్రియను

నుండి విదిపించబడిన ఫ్లెగోస్ క్రీస్తు శకం 120 లో టైకికస్సు మరియు సుటోనియస్సుల సమయాన్ని గురించి వ్రాస్తూ, క్రీస్తు సిలువపై ఉన్నప్పుడు చీకటి కమ్మిన విషయాన్ని వ్రాశారు.

సిరియా రచయితయైన మర బార్- సేరాపియను, తన కుమారునితో మాట్లాడుతూ యేసు తన బొదలను బట్టి చంపబడినట్లు చెప్పాడు. హాస్య రచయిత, చరిత్రకారుడు, లూసియను, పురాతన విషయాలను ఏవిదంగా వ్రాయాలనే అంశాలను, వ్రాసేవిదానాన్ని, దాని నిబంధనలను గురించి మనకు వివరించాడు. సిలువ వేయబడిన యేసును గూర్చి హాస్యాస్పదంగా మాట్లాడుతూ, ఆయన సిలువ వేయబడిన తాంత్రికుడు మరియు తనను విమ్మదించిన వారికి సహోదరులుగా మెలగమని  మరణానికి భయపడవద్దని చెప్పేవాడన్నాడు. యేసు వీటికొరకే మరణించాడు.

క్రైస్తవేత్తర చరిత్రలో మనకు ఇలాంటి ఆధారాలు లభించాయి. అదే కాకుండా, సిలువ మరణాల గురించి మనకు వైద్యపరంగా వివరాలు దొరికాయి. 15 సంవత్సరాల క్రితం అమెరికను మెడికలు అస్సోసియేసను పత్రిక- ఒక పాస్టరు మరియు ఇద్దరు వైద్యులు కనుగొన్న అంశాలను గురించి ప్రకటించారు- సిలువ మరణం గురించి వ్రాశారు, వీరు యేసు కోక మరణవాగ్మూలాన్ని వ్రాశారు.

కనుక వైద్య పరంగా క్రైస్తవేత్తర ఆధారాలు దొరికాయి పౌలు ఇక్కడ క్రొత్త నిబంధనలో నాయకుడు, అతడు ప్రత్యక్షసాక్షి అని అందరూ అంగీకరించారు. కనుకనే, జాస్ డోమనికు క్రోస్సను, మార్కస్సు బోర్గ్ లు ఏమాత్రం సందేహించకుండా క్రీస్తు జీవితంలో సాక్షులున్నారని, సిలువ కచ్చితంగా ఉన్నదని, దీనికి పలువురు సాక్షులున్నారని చెబుతున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : జీసస్ సెమినరీలో నాయకులైన జాన్ డోమనికు క్రోస్సను పేతురు జెన్నింగుసుతో కలిసి ABC కార్యక్రమంలో యేసు శరీరాన్ని సిలువపై నుండి దించి, చెత్తకుప్పలో పడవేయగా, కుక్కలు తినివేశాయని చెప్పాడు. ఈ విచిత్రమైన ప్రకటనకు ఏవైనా చరిత్ర ఆధారాలున్నాయా అని నేను డా. హబెర్మాస్ ను అడిగాను.

**డా. గేరి హెబెర్మాస్:** సిలువ సమయములో ఆయన అనుచేరులేవ్వరూ ఆయనను అనుసరించి వెళ్లలేదని చెప్పగలను. ఐతే, దీని వలన దేనినీ నిరూపించలేము. వివరాలు ఆయనకు అనుకూలంగా లేవనే సూచన ఇది. దీనికి నా సమాధానం, శవాన్ని కుక్కలు తిన్నాయని నిరూపించే అధారం ఒక్కటి కూడా లేదు.ఆయనను సమాధి చేసిన తరువాత ఆ సమాధి కాలీగా ఉంచబడిందనడానికి అనేక ఆధారాలున్నాయి. ఆయనను సామూహిక సమాధిలో పదవేశారనే సాక్ష్యాలూ లేవు. శవాన్ని సాదారణంగా అక్కడే పదేస్తారని మీరన వచ్చు. ఐతే యేసు విషయంలో అలా జరగలేదని చెప్పే గొప్ప సాక్ష్యం మనకున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇక యేసు ఘనముగా సమాధి చేయబడ్డాడనే రెండవ విషయాన్ని గమనిద్దాం. డా. విలియం లేన్ క్రైగ్ దీని సాక్ష్యాదారాలను వివరిస్తారు.

**డా. విలియం లేన్ క్రైగ్, :** యేసును ఆయన తల్లి, స్నేహితులు సమాధిలో ఉంచారని సువార్త లంతున్నాయని పేతురు జెన్నింగ్స్ ABC కార్యక్రమంలో చెప్పినప్పుడు నేను నవ్వుకున్నాను. ఇక్కడ ఆదిమ క్రైస్తవ సంఘంలో, అనేక అశాబ్దాల కాలంలో యేసు సమాధి కథ అభివృద్ధి చెందినట్లయితే, యేసును ప్రేమించే తల్లి, విశ్వాసంతో సేవించే శిష్యులు, ఆయన్ను సమాధిచేసారనే కథనే ప్రజలందరూ వినాలని ఆశిస్తారు.

ఐతే సువార్తలు అలా చెప్పడములేదు. సువార్తలలో మనకు అకస్మాత్తుగా కనబడుతున్న ధనవంతుడు అరిమత్తయి యోసేపు, యేసు శరీరాన్ని తీసుకుని వెళ్లి రాతి సమాధిలో ఉంచాడని, నజరేయుడైన యేసును ఎంతో ఘనంగా, మర్యాదగా సమాధి చేశాడని సువార్తలు మనకు తెలుపుతున్నాయి. అంతేకాక, ఇతడు సనహెద్రిను సభ సభ్యుదని మనకు మార్కు చెబుతున్నాడు. యేసు క్రీస్తుకు సిలువ శిక్ష విదించిన అదే సభకు చెందినా అరిమత్తయి యోసేపు యేసును నేరస్తులకు ప్రత్యేకించబడిన సామూహిక సమాధిలో పడవేయబడకుండా, సిలువలో వ్రేలాడుతున్నా ముగ్గిరిలో యేసు శవాన్ని మాత్రమె క్రిందికి దించి సుగంధ ద్రవ్యములను పోసి సమాధిచేశాడు. ఇది అసాధారణం, దీనిని మేరు వివరించి చెప్పాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, జాస్ డోమనిక్ క్రోస్సన్ యొక్క సిద్ధాంతమైన యేసును చెత్త కుప్పపై వేయగా కుక్కలు తిన్నాయనే విషయాన్ని వదిలి దీనికి ఎందుకు ప్రాధాన్యత యివ్వాలి?.

**డా. విలియం లేన్ క్రైగ్, :** యేసు క్రీస్తు సమాధి చేయబడినాడనే ఉదంతాన్ని వివిధ సాక్ష్యాలు సమర్ధిస్తున్నాయి. వీటిలో ముఖ్యమైనది క్రొత్త నిబంధనలోని అనేక వచనాలు దీనిని గురించే వ్రాయబడటం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఎక్కడ?

**డా. విలియం లేన్ క్రైగ్, :** ఉదాహరనాక్, పౌలు వ్రాసిన మొదటి కొరింధీ పత్రిక 15వ అధ్యాయం, ఈ పారంపర్యాన్ని గురించి చెబుతున్నది. "క్రీస్తు మన పాపములకై మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము లేపబడెను, సహోదరులకు కనబడెను." (1కొరింధీ 15: 3-4).

దీనిలో రెండవ భాగము యేసు సమాధి గురించి చెబుతున్నది. యేసు సిలువ తరువాత ఐదేళ్ళ లోపల తేదీని పారంపర్య ఆచార క్రమం వారు నిర్ణయించారు. కనుక ఇది ఆ తర్వాత దశాబ్దంలో రూపొందిన కట్టు కథ అని, చివరిగా సువార్తలలో చేర్చారని తోసి పారవేయడానికి వీల్లేదు.

అంతేకాక, మీరు మీరు ఈ సూత్రాలను ఒకవైపు సువార్తలలో చెప్పబడిన అంశాలతోను, మరొకవైపు అపొస్థలుల కార్యములలోని ప్రసంగాలతోను పోలిస్తే, మీకేం తెలుస్తుందంటే ఈ నాలుగు అంశాల ప్రారంపర్యాచార నియామకులు, ఆదిమ క్రైస్తవులు జరిగిందని చెబుతున్న సిలువ శిక్షను, అరిమత్తయి యోసేపు యేసును సమాధి చేయడాన్ని, యేసు పునరుత్థానాన్ని, శూన్య సమాధి కనుగొన బడటాన్ని, యేసు అనేకులకు కనబడటాన్ని తెలుపుతున్నారు. కనుక యేసు సమాధి చేయబడటాన్ని, ఇతర అంశాలను పలువురు దృవీకరించడం ఇక్కడ మనకు కనబడుతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : చరిత్రకారులు ఆశించినది అదేకదా?

**డా. విలియం లేన్ క్రైగ్, :** క్రొత్త నిబంధన పండితులలో అనేకులు నేడు, ఆది కాలంలో, చరిత్రాత్మకంగా యేసు సమాధి చేయబడినాడనే అంశాన్ని, ఎలాంటి అనుమానాలు లేకుండా అంగీకరిస్తున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇప్పుడు మూడవ సత్యం- యేసు జీవితం ముగిసిందనుకుంటూ శిష్యులు కృంగిపోయి నిరాశలో పడిపోయిన అంశం.

**డా. గేరి హెబెర్మాస్:** ఔను, ఇది అన్ని సువార్తల లోనూ వ్రాయబడింది. మార్కు 16 అధ్యాయంలోనూ ఇది ఉన్నది. ఐతే విమర్శకులు దీన్ని ఎక్కువగా ప్రశ్నించకపోవడానికి కారణం, దీన్లోని మానసిక కారణాలు చాలా భలమైనవని అనుకుంటున్నాను. మీయొక్క ప్రియమైన మిత్రుడు, అతడితోటి చాలా సన్నిహితంగా

మీరు మూడేళ్ళు తిరిగారు, మీయొక్క వ్యక్తిగత ఆశలను, కుటుంభ ఆశలను ఆతడిపైనే నిలిపారు, శిష్యులు ఆయనపై ఎంతగా ఆశపెంచుకున్నారంటే నీ కుడి వైపున ఒకరు ఎడమ వైపున ఒకరు కూర్చోమంటావా అనడుగుతున్నారు. ఆయనను చంపివేశారు. ఆయనను ఎంతో క్రూరంగా చంపేశారు. యూదులకు దొరక్కుండా వీరు దాక్కోవలసి వచ్చింది. ఈ సంగతి యోహాను సువార్తలో వ్రాయబడి యున్నది. శిష్యుల ఆశలు ఒక్కసారిగా కూలిపోయాయి. ఆయన చనిపోయాడు, వీరు మళ్ళీ సముద్రంలో చేపలు పడదామా అని ఆలోచిస్తున్నారు. మానసికంగా ఈ శిష్యులు గొప్ప అయోమయ స్థితిలో ఉన్నారు. క్రొత్త నిబంధన వచనాల్ని మానసిక శాస్త్రం గట్టిగా సమర్థిస్తున్నది. ఇంత గొప్ప వేదన తర్వాత విజయం సాధించామని వీరు ఎలా అనుకుంటారు?

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మొదటిగా కార్యక్రమం చూస్తున్న వారికి, యేసు క్రీస్తు సిలువ వేయబడిన కాలం గురించి విమర్శకులందరు అంగీకరించిన 12 అంశాలను పరిశీలిస్తున్నాం. యేసు నిజంగా మృతులలోంచి లేచాడనే చరిత్ర సాక్ష్యాదారాలు నిరూపిస్తున్నాయా అనే ప్రశ్నకు మేము జవాబు చెబుతున్నాము.

తత్వవేత్త డా. విలియం లేన్ క్రైగ్ ఈ ప్రశ్నకు జవాబు చెబుతున్నారు.

**డా. విలియం లేన్ క్రైగ్, :** ఈ నాలుగు సత్యాలు, మర్యాదగా సమాధి చేయబడటం, శూన్య సమాధి కనుగొన బడటం, పునరుత్తానుదిన క్రీస్తు ప్రజలకు కనబడటం, దేవుడు యేసు క్రీస్తును మృతులలోంచి లేపాడని ఆయన శిష్యులు విశ్వసించడం, ఇవన్నీ, ఈ అంశాల్ని గురించి వ్రాసిన క్రొత్త నిభందన విమర్శకులలో పలువురుని ప్రభావితం చేశాయి. నేను నొక్కి చెబుతున్నాను, నేను సనాతనాచార పరమైన పండితుల్ని గురించి ఇక్కడ చెప్పడం లేదు. విశాల దృక్పదం కలిగిన పండితుల్ని గురించి చెబుతున్నాను. ఈ నాలుగు అంశాలను

ఒప్పుకుని వారిని, వామపక్ష, తీవ్రవాద క్రొత్త నిబంధన పండితులనవచ్చు. ఐతే ఈ అంశాల్ని గురించి వ్రాసిన పండితుల్లో అనేకులు యేసును యూదుల మర్యాద చొప్పున సమాధి చేయడం, శూన్య సమాధి, పునరుత్థానం తర్వాత కనబడటం- యేసు లేచాడని శిష్యులు నమ్మడం, వీటన్నిటినీ అంగీకరిస్తున్నారు.

సరే, ప్రత్యేకంగా శూన్య సమాధిని గురించి మాట్లాడితే, ఈ అంశాన్ని గురించి వ్రాసిన పండితులలో అనేకులు, యేసును అనుసరించిన స్త్రీలు, ఆదివారం ఉదయాన సమాధిలో ఎవ్వరూ లేరనే విషయాన్ని కనుగొన్నారని అంగీకరిస్తారు. మార్కు సువార్తలో ఉన్న శూన్య సమాధి కథనానికి ఇది చరిత్ర సాక్ష్యాదారం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇది నిజమని ఎలా కనుగున్నారు?

**డా. విలియం లేన్ క్రైగ్, :** శూన్య సమాధి కథనం అనేక సాక్ష్యాదారాలను కలిగి యున్నది. ఉదాహరణకు, నేను మునుపే చెప్పినట్లు, సమాధి చేయబడటం, శూన్య సమాధిని సమర్థిస్తున్నది. యేసు సమాధి చేయబడటం చారిత్రక సత్యమైతే, సమాధిలో ఎవ్వరూ ఉండకపోవడమనేది దానికి చాలా వెనుక ఉండదు. ఎందుకంటే, సమాధి మూసివేయబడి ఉన్నట్లయితే శిష్యుల్లో పునరుత్థాన విశ్వాసం కలిగియుండదు.

రెండవదిగా, అనేక ఆదిమ ఆధారాలు వేర్వేరుగాను ఉమ్మడిగాను శూన్య సమాధి కథనాన్ని సమర్థిస్తున్నాయి. మార్కు సువార్త దీన్ని దృవీకరిస్తున్నది. ఈ ఆధారాలను వాడుకుని మార్కు తన సువార్తను వ్రాశాడు, ఐతే మత్తయి, లూకా నే కాక యోహాను సువార్త కూడా శూన్య సమాధిలో ఎవ్వరూ లేరనే అంశాన్ని మత్తయి వేరు విదంగా చెబుతూ, సమాధి వద్ద కావాలి వారు కాపలాగా ఉన్నారని వ్రాసినందున మత్తయి దీనిని ఊహించి వ్రాయలేదు గాని, ఆ కాలపు పారంపర్యాచారాన్ని బట్టి ఆదినిజమని మనము గ్రహించగలము.

యెహోను యేసు సమాధి చేయబడుటను, కాళీ సమాధిని గురించి వ్రాసిన విధానం మిగిలిన మూడు సువార్తలలోని వాటికన్న భిన్నముగా ఉన్నాడని పండితులు గుర్తించారు. 1 కొరింధీ 15వ అధ్యాయంలో పౌలు శూన్య సమాధిని సూచిస్తున్నాడని నేను తలుస్తున్నాను. పదిహేనవ అధ్యాయం నాలుగవ వచనం లేఖనముల ప్రకారం మూడవ దినమున లేపబదినాదని చెబుతున్నది. (1 కొరింధీ 15:4) ఇక్కడ ఈ వచనం సువార్తలలోని శూన్య సమాధిని కధనాన్ని అపోస్తలుల కార్యములలోని శూన్య సమాధిని దృవీకరిస్తున్నది. కనుక యేసు క్రీస్తు శూన్య సమాధిని ఈ వచనాలు సంగ్రహంగా తెలుపుతున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : యేసు సమాధి కాళీగా ఉన్నాడని మొదటి కనుగున్నది స్త్రీలేనని చరిత్రాధారాలు తెలుపుతున్నాయి. రచయిత యేసును గురించిన ఈ కధను కల్పించి చెప్పినట్లయితే శూన్య సమాధిని మొదట చూసినది స్త్రీలు అని వ్రాసి ఉండేవాడు కాదని డా. క్రైగ్ చెబుతున్నాడు.

**డా. విలియం లేన్ క్రైగ్,** : సమాధిలో ఎవరూ లేరని చరిత్ర కూడా అంగీకరిస్థున్నదని చెప్పేందుకు మరొక ఆధారం, శూన్య సమాధిని స్త్రీలు కనుగున్నారనే ఆశ్చర్యకరమైన అంశం. ఇది ఎందుకు ఆశ్చర్యకరమని గుర్తించాలంటే, మొదట శతాబ్దపు యూదా సమాజంలో స్త్రీల స్థానాన్ని గురించి రెండు సంగతుల్ని తెలుసుకోవాలి. మొదటిది, స్త్రీలు ఇక్కడ రెండవ తరగతి పౌరులుగా జీవిస్తున్నారు. ఉదాహరణకు, ఆ కాలపు యూదా పండితులు, "మగ పిల్లల్ని కన్నవాడు అదృష్టవంతుడు, ఆడ పిల్లల్ని కన్నవాడు దురదృష్టవంతుడనేవారు". ఇక్కడ స్త్రీలకు ఎక్కువ ప్రాధాన్యత లేదనేది సుస్పష్టం.

రెండవది, స్త్రీలు చెప్పే సాక్ష్యం నమ్మదగినది కాదని భావిస్తూ, యూదుల న్యాయస్తానాలలోనికి సాక్షులుగా రావడానికి స్త్రీలను అనుమతించేవారు కాదు. కనుక ఈ సత్యాన్ని బట్టి యేసు క్రీస్తు శరీరం సమాధిలో లేదని

మొట్టమొదట కనుగొని సాక్ష్యమిచ్చినది స్త్రీలే కావడం ఆశ్చర్యం కదా! దీని తర్వాత ఏదైనా కథనాలు వస్తే, పేతురు యోహానులు మొదట వచ్చి శూన్య సమాధిని కనుగున్నారని వ్రాసి ఉండేవారు. స్త్రీల సాక్ష్యాన్ని నమ్మని ఆ కాలంలో యేసు క్రీస్తు సమాధిలో ఎవ్వరూ లేరని స్త్రీలు కనుగున్నందున, ఇది ప్రజలకు నచ్చినా నచ్చక పోయినా యేసు క్రీస్తు శరీరంలేని సమాధిని కనుగున్నది స్త్రీలే గనుక, బైబిలులోని నాలుగు సువార్తలు స్త్రీలను గురించిన సత్యాన్ని మనకు వెల్లడిస్తున్నారు.

**డా. గేరి హెబెర్మాస్:** మొదటిగా, మీరు సువార్త సంఘటనల్ని వివరిస్తూ బోధలో ఒక గొప్ప అంశాన్ని చెప్పాలనుకుంటే, స్త్రీలను మాత్రం మొదటి సాక్ష్యులుగా తీసుకోకండి వారిని ప్రజలు అంగీకరించారు. లూకా 24:11 స్త్రీల మాటల్ని ప్రజలు నమ్మలేదంటున్నది. స్త్రీల మాటల్ని ప్రజలు నమ్మకుంటే, వారినెందుకు సమాధి వద్దకు పంపడం? కనుక స్త్రీల సాక్ష్యం ఇక్కడ ముఖ్యమైనది.

రెండు, సూన్య సమాధి గురించి ఆదిలోనే చెప్పబడింది. పౌలు 1 కొరింథీ 15లో ఆయన చేనిపోయి, సమాధి చేయబడగా, విత్తబడినదే తిరిగి బైటకు వచ్చి అందరికీ కనబడినదంటున్నాడు.

ఈ సువార్త యెరూషలేము నగరంలో ప్రకటించబడినది, వీరు క్రీస్తు పునరుత్థానం గురించి ప్రకటిస్తూ, యేసు క్రీస్తు లేని శూన్య సమాధితో ప్రారంభించలేదు. యేసు ప్రత్యక్షతలే ఎక్కువ ప్రాధాన్యమైనది. ఐతే స్త్రీలను వాడుకోకూడదని, ఆదిలోనే ఆ సంగతిని చెప్పకూడదని నేనన్నా కొంతకాలం ఆగాలి, వారు ఆగలేదు.

మూడవదిగా, యెరూషలేములో చెయ్యకూడదు. అక్కడ ప్రజలు దీనిని అంగీకరించారు. ఎందుకంటే యూదుల నాయకులుగాని, రోమియ్యులు గాని ఆ శరీరాన్ని బైటకుతీస్తే ఏబైరోజుల తర్వాత ఆ శరీరమేలా

గుంటుందంటున్నారు? "ఇదిగో, ప్రజలారా, చూడండి, యేసు శరీరంపై దుస్తులింకా అలాగే ఉన్నాయి. ఆయన్ను సిలువ వేశారు. దీని గురించేమంటారని అడుగుతారు?". కనుక యెరూషలేము తగిన స్థలంకాదు.

కనుక, సమాధిలో ఎవ్వరూ లేరని చెప్పేందుకు, మనకు దొరికిన సాక్ష్యాదారాలు ఇవి. జరిగిన స్థలం, చూసిన స్త్రీలు, ప్రార్మ్యాకాల ఆధారాలు పునరుత్థానాన్ని గురించిన బోధించేందుకు తగిన అంశాలు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, వచ్చేవారం యేసు పునరుత్థానాన్ని గురించిన మరిన్ని సాక్ష్యాదారాల్ని పరిశీలించబోతున్నాం. ఇక్కడ ఒక ప్రశ్న, నిజంగానే యేసు లేచాడని సాక్ష్యం నిరూపిస్తే అప్పుడేంచేస్తారు? అప్పుడు మీకేమనిపిస్తుంది? అనగా, యేసు తనను గురించి తాను చెప్పుకున్న అంశం, తాను దేవుని కుమారుడనని తాను చెప్పిన అంశం మీరు నమ్మాలి. అనేకులకు బదులుగా బలియాగ మావ్వడానికి ఆయన ఈ లోకానికి వచ్చారు, అనగా సిలువలో మరణించడం ద్వారా నీ నా పాపాలకు వేల చెల్లించేందుకు వచ్చాడు.

యేసు జీవితాన్ని గురించి తెలుసుకుని, ఆయన మృతులలోంచి లేచాడని నమ్మి, ఆయన దేవుని కుమారుడని నమ్మినంత మాత్రాన, ఆయనతో మనకు వ్యక్తిగత సంబంధమున్నదని, పాప క్షమాపణ పొంది పరలోకం వెళ్తామని అనుకోకూడదు. ఎప్పుడో ఒకప్పుడు మీ పైన మాకున్న నమ్మకాన్ని యేసు క్రీస్తుపైకి మార్చుకోవాలి. ఆయన ఎదుట నీవు పాపివని అంగీకరించి, ఈ క్షణం నుండి ఆయనే ఈ పాపాల్ని క్షమించగలడని నమ్ముతున్నానని నీకు ఆయన నిత్య జీవము నిచ్చి, నీ జీవితంలోకి వచ్చి నన్ను మార్చమనీ వేడుకోవాలి.

మీరు కోరితే, యేసుతో ఆ సంబంధాన్నిప్పుడే ప్రారంభించగలరు. కోరితున్నారా? ఔనంటే, ఇప్పుడే నాతో కలిసి ప్రియ దేవా! నీవు దేవుని కుమారుడవని నమ్ముతున్నాను అనండి. నాకోసం సిలువపై మరణించావు. నాకై వేల చెల్లించావు. మూడవ దినమున లేచి ఇప్పుడు సజీవుడుగా ఉన్నావు. నా జీవితంలోకి రమ్మని

ప్రార్థిస్తున్నాను. ఈ క్షణం నుండి నీవే నా రక్షకుడవు, ప్రభువని నమ్ముతున్నాను. నన్ను చేర్చుకున్నందుకు వందనాలు. ఆమెన్!

సరే, మీరిలా ప్రార్థించినట్లైతే, ఎవరైనను (అనగా నీవు) దేవుని నామమున ప్రార్థిస్తే, వారు రక్షణ పొందుదురని బైబిలు మనతో చెబుతున్నది. దేవుడు మనకీ వాగ్దానాన్నిచ్చాడు. నిన్ను రక్షించాడు. మనిషి చేయగల అతి ముఖ్యమైన ప్రార్థన ఇదే.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org